# అగ్గిపుల్ల - జీవితం

## కందుకూరి వెంకట మహాలక్ష్మి




నిన్న మొన్నటి వరకు డాక్టర్ మహేష్ ఒక మామూలు సర్జన్ మాత్రమే.

కానీ ఈ రోజు నుంచి డాక్టర్ మహేష్ ప్రఖ్యాతి గాంచిన కార్డియాక్ సర్జన్. ఇప్పుడు అతని పేరు తెలియనివారు, విననివారు లేరు. ఏ పేపరు చూసినా హెడ్‌లైన్లల్లో అతని పేరే. రేడియో పెట్టినా, టీ.వి.న్యూస్ విన్నా డాక్టర్ మహేష్ పేరే! పత్రికలవాళ్ళు, ఫోటో గ్రాఫర్లు, ఇంటర్వ్యూల కోసం అతనింట్లో పడిగాపులుపడి కూర్చుంటున్నారు.

పార్లమెంటులో రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహితం అందరూ అతన్ని అభినందించారు. ఇక డిన్నర్లు, మీటింగ్‌ల విషయం వేరే చెప్పనక్కరలేదు.

ఒక్క రాత్రిలో, యింత అకస్మాత్తుగా డా॥మహేష్ జీవితంలో యింత మార్పు వస్తుందని అతనే వూహించలేదు. ఎన్నాళ్ళనుంచో ఎదురు చూస్తున్న అవకాశం వచ్చింది. ధైర్యం చేసి సాహసం చేశాడు. విజయపతాకం ఎగరెయ్యగలిగాడు. అనుకున్నది సాధించిన డా॥మహేష్ ఆకాశాన్నందు కున్నంత ఆనందంతో ఉక్కిరి, బిక్కిరి అయిపోతున్నాడు. డా॥మహేష్ జాతక చక్రం యింతలా మారిపోవడానికి కారణం

వైద్య శాస్త్రంలో ఒక గొప్ప చరిత్రను సృష్టించాడే!

దేశంలో యింత సంచలనాన్ని సృష్టించిన విషయం డా॥మహేష్ చేసిన ఒక గుండె ఆపరేషన్ అదీ రోజుల పసిపాపకి ఆపరేషన్ చేసి గుండె మార్పిడి చెయ్యడం అదీ మన దేశంలో యితనే తొలిసారి యిటువంటి ఆపరేషన్ చెయ్యడం.

గుండె జబ్బుతో పుట్టిన ఆ పాపకి ధైర్యంచేసి, ఆ బిడ్డ తల్లిదండ్రుల అనుమతిపైన ఆపరేషన్ చేసి గుండె మార్పిడి చేశాడు. ఆపరేషన్ సక్సెస్ అయింది. అంతే డా॥మహేష్ ముఖంలో వెయ్యి సూర్యుల కాంతి వెల్లి విరిసింది. ఆపరేషన్ అయి నలభై ఎనిమిది గంటలు గడిచాయి. పాప ప్రమాదపు గడియల నుంచి బైట పడింది.

ఈ ఆపరేషన్ మహేష్ జీవితాన్ని గొప్ప మలుపు తిప్పింది. గుండె జబున్న ప్రతి వాళ్ళూ మహేష్ తనని ఒక్కసారి చూస్తే చాలన్న ఆశతో అతన్ని చుట్టూ తిరుగుతున్నారు.

ఈ పాప పూర్తిగా కోలుకుని తనకో గుర్తింపుని శాశ్వతంగా తేవాలి అప్పుడే తను పత్రికల వాళ్ళకి, మిగతా ప్రెస్ వాళ్ళకి ఇంటర్వ్యూ ఇస్తాననీ, మిగతా పేషంట్లని చూస్తాననీ, ప్రస్తుతం ఆ పాప రక్షణ తనే చూడాలని చెప్పి, పాప ప్రక్కనే కూర్చుని తన ప్రాణాన్ని కాపాడుకుంటున్నట్లు కాపాడుకోసాగాడు. ఏ నర్సుమీద, ఏ కంపౌండర్ మీద ఆ పాప బాధ్యతని వదలటంలేదు. మొదటి రెండు, మూడు రోజులే కాకుండా, ఆపాపని ఆసుపత్రినుంచి పంపేవరకు పాప పనులన్నీ స్వయంగా తనే చేసేవాడు.

పాపని డిస్‌చార్జిచేసి యింటికి పంపించారు. అయినప్పటికీ నాబాధ్యత తీరిపోయిందని డా॥మహేష్‌కి అనిపించలేదు. రోజు ఆసుపత్రికొస్తూ ఓసారి పాపని పరీక్షించి జాగ్రత్తలు చెప్పి, మందులిచ్చి వచ్చేవాడు. ఇలా డా॥మహేష్ జీవితంలో ఈ పాప ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. పెరిగి పెద్దదవుతున్న పాప మనసులో కూడా డా॥అంకుల్ ఒక ముఖ్యమైన వ్యక్తిగా హత్తుకు పోయాడు.

ఎప్పుడయినా తేడా వచ్చినా, మరే సుస్తీ చేసినా తల్లిదండ్రులకంటే డా॥మహేష్ ఎక్కువ ఆందోళన చెందేవాడు. తన హృదయంలో అలాంటి స్థానాన్ని ఆక్రమించి, అంత ఆప్యాయతని సంపాదించిన ఆ పాప వైద్య విషయంలో ఆయన ఎప్పుడూ డబ్బుగురించి

## దీపకాంతి

సీ॥ నిరుపేదకేనాడు నిత్యాన్నముంగల్గు
దీనుల దశలెప్పుదిరుగునొక్కొ;
నైరాశ్యమందున వైరాగ్యమొందిన
నిర్భాగ్యులెన్నడు నిల్తురొక్కొ;
స్వగతంబులేనాడు మార్గదర్శకములై
వింత తీరుల్లోన వెల్గునొక్కొ;
గణనీయమైనట్టి గర్వరాహిత్యంబు
లేనాడు మనముల కెక్కునొక్కొ;
గీ. నాడె నిజమైన దీపావళి నరులకంత
దివ్యతేజానాడెగా దిశలు వెల్గ
నాడె నర్తించు భూ ప్రజనంతముగను
నాటికై వేచి నాకమ్ము నందుకొనెద!

**-కొడుకుల సూర్య సుబ్రహ్మణ్యం**

ఆలోచించేవాడు కాదు. డాక్టరు ఫీజుగానీ, మందుల ఖర్చుగానీ తల్లితండ్రులు బలవంతంగా యివ్వబోయినా తిరస్కరించి 'పాప నా కూతురు' అనే వాడు. అలాంటి అనుబంధాన్ని పెంచుకున్న డాక్టర్ మహేష్ పాపని కంటికి రెప్పలా కాపాడుకునేవాడు.

కొందరు చేసే గొప్ప కార్యాలకి ఆశించకుండానే పరపతి, డబ్బు, కానుకలు వచ్చేస్తాయి అదే జరిగింది డా॥మహేష్ విషయంలో. ప్రధాన మంత్రి విందుకి ఆహ్వానించడం, ప్రముఖ దిన వార పత్రికలు అతనీ గురించి, అతను చేసిన ఈ ఘన కార్యంగురించి వ్యాసాలు వ్రాయడం, ఇంటర్వ్యూలు, సన్మానాల గురించి వేరే ఇక చెప్పనక్కరలేదు. గోడలు నిండిపోయిన సర్టిఫికెట్లు, అభినందిస్తూ యిచ్చిన మొమెంటోలు యిల్లు నిండిపోయాయి. అవి చూస్తూ అనుకునేవాడు ఇవన్నీ నాకు సంపాదించి పెట్టింది ఆ పాపే అందుకు ఆ పాప ఫోటో నా యింట్లో వుండాలి" ఓ ఫోటో తెచ్చుకుని తన టేబుల్ పైన పెట్టుకున్నాడు.

రోజులు, నెలలు, ఏళ్ళు గడుస్తున్నాయి. పాప రోజురోజుకి పెద్దదవుతూ జుబ్బాలనుంచి గౌన్లల్లోకి, గౌన్లనుంచి పరికిణీలకి, అందుల్లోంచి ఓణీల్లోకి ఎదిగింది.

డాక్టర్లు ఎందరెందరికో వైద్యం చేస్తారు. ఆపరేషన్లు చేస్తారు. వారికిది దిన చర్యల్లో ఓ భాగం, కర్తవ్యం. కానీ కొందరిపట్ల అలా రొటీన్గా వుండదు. సొంతవాళ్ళకిలాగ అనిపిస్తుంది. ఆ కోవలోకి చెందిందే ఈ పాప కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ పాప ఆయన ఆరోప్రాణం.

పాపకి మన్విత అని తల్లితండ్రులు పేరు పెట్టుకున్నారు. మహేష్‌కి మాత్రం ఆ అమ్మాయి పాపే!పాపా! అని తప్ప ఏపేరూ పెట్టి పిలవడు. రెగ్యులర్ చెకప్‌లకి వచ్చినప్పుడు తిన్నగా మహేష్ గదిలోకి వెళ్ళిపోతుంది. ఆమెకి ఏ అప్పాయింట్‌మెంట్ అక్కరలేదు. డా॥మహేష్ కూడా ఓ పేషంటుని చూసినట్లు కాకుండా తన బిడ్డలా ఆమెని పక్కన కూర్చోబెట్టుకుని కబుర్లు చెప్తూ తీరికైనప్పుడు పాపని చెకప్ చేసి తగిన జాగ్రత్తలు చెప్పి, మందులిచ్చి పంపిస్తూవుంటాడు.

ఎక్స్పిరిమెంట్‌గా తీసుకుని చేసిన ఆపరేషను సక్సెస్ అయింది. అన్నీ సవ్యంగా జరగడంతో ఓ సామాన్యమైన డాక్టర్‌గా జీవిస్తున్నతను పాప ఆరోగ్యం మెరుగుపడుతున్నట్టే ఆయన జీవన గమనంలోనూ మార్పు వచ్చింది. అతని సంపాదనా హోదా పెరిగాయి. కోట్లకి పడగెత్తాడు. మూడంతస్తులమేడ, సొంత ఆసుపత్రి, నౌకర్లు, కార్లు, కొడుకుని విదేశాలకి చదువుకి పంపడం ఇలా ఎంతో మార్పు. ఎక్కడికెళ్ళినా అపారమైన గౌరవాభిమానాలతో ఆహ్వానించడం ఇవన్నీ లభించింది ఈ పాపవల్లే! అనుకునే వాడు మహేష్.

చూస్తుండగానే పాప డిగ్రీ పూర్తి చేసింది. తరువాత పి.జి.లో చేరింది. తల్లితండ్రులు మన్వితకి పెళ్ళి సంబంధాలు చూడసాగారు. ఈ విషయం తెలిసిన డా॥మహేష్ పాప తల్లితండ్రులతో చెప్పాడు 'చూడండి! పాప ఏయింట్లో అడుగు పెట్టినా ఆమె జీవితం ఆనందంగా, సుఖంగా వుండాలి. ఏమాత్రం తొందరపడి చెయ్యొద్దు. పిల్ల సుఖపడే యిల్లు చూడండి. దానికి కావలసిన ఆర్థిక సహాయం ఏదన్నా వుంటే నేనున్నానని మర్చి పోవద్దు అని చెప్పాడు.

మగపెళ్ళివారికి మన్విత నచ్చినా గుండె మార్పిడి మాట చెప్పగానే వెనక్కి తిరిగి వెళ్ళిపోయేవారు. అలా ఆమె పి.జి. కూడా పూర్తయింది. దాంతో తల్లితండ్రుల ఆందోళన కూడా పెరిగింది. అలా చూడగా, చూడగా చివరకి మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఓ పెళ్ళికొడుకు తాలూకువాళ్ళు మన్వితని చేసుకోడానికి అంగీకరించారు. వాళ్ళకీ ఒక్కడే కొడుకు లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు కదా

అన్న ఉద్దేశ్యంతో ఒప్పుకుని తాంబూలాలు పుచ్చుకున్నారు.

పట్టుచీర పేక్ చేయించుకుని పాప యింటిగేటు ముందు కారాపి లోపలి కెళ్ళాడు డా॥మహేష్. అమ్మా మన్వితా! చూడమ్మా నీ డాక్టర్ అంకుల్ వచ్చారమ్మా! అంటూ కూతుర్ని పిలుస్తూ, ఇటు తిరిగి రండి డాక్టర్‌గారూ మీపాప పెళ్ళికూతురయిపోయింది " అంటూ లోపలికి తీసుకెళ్ళాడు. డాక్టర్ మహేష్‌ని చూసి పరిగెత్తుకొచ్చి భుజాలచుట్టూ చేతులేసి 'అంకుల్' అంటూ హత్తుకుపోయిన మన్విత భుజం తట్టి తను తెచ్చిన చీరయిచ్చి పాపవైపు మురిపెంగా చూడసాగాడు. బుగ్గని చుక్క, కల్యాణంబొట్టు, కాళ్ళకి పారాణి, పట్టుచీరలో పెళ్ళికూతురు శోభతో వెలిగిపోతున్న పాపని చూసి చెప్పలేని ఆనందం గుండెల్లోంచి పెల్లుబుకొచ్చింది. ఈ ఆనందం ఆనంద భాష్పాలుగా మారి జలజలా రాలాయి. నా పాప నేను ఛాలెంజిగా తీసుకుని చేసిన ఒక మంచి పనికి మచ్చుతునక. ఈనాడు పెళ్ళికూతురయింది. ఇల్లాలు కాబోతోంది, రేపు తల్లి అవుతుంది. నా చేతుల్లో ఆడిపాడిన పాప నా కళ్ళెదురుగా త్వరలో ఒకరికి భార్యకాబోతోంది. నేను ప్రాణపదంగా పెంచిన ఈ బిడ్డ నేనున్నన్నాళ్ళూ నా ఒక గొప్ప ప్రక్రియకి గుర్తుగా శాశ్వతంగా వుండిపోవాలనుకుని మళ్ళా పాపని గుండెలకి హత్తుకుని, తలమీద ముద్దిచ్చి మనసారా దీవించాడు.

పాప పెళ్ళి మధ్యతరగతి కుటుంబీకుల యింట్లో జరిగినట్లు జరగలేదు. జమీందార్లయింట్లో జరిగినట్లు జరిగింది. దానికి కారకుడు డా॥మహేష్ అతను యివ్వగలిగింది యిచ్చి, చెయ్యగలిగింది చేసి ఎంతోఘనంగా పాపని చీర, సారెలతో అత్తవారింటికి పంపించాడు. అత్తవారింటికి పంపేముందు ఆమె భర్తఅత్తమామగార్లని పిల్చి పాప ఎలా పెరిగిందీ, ఈ ఆపరేషన్‌కి తానెంత కష్టపడిందీ, ఇప్పటి వరకూ ఎంత జాగ్రత్తగా చూసుకున్నదీ చెప్పి చివరగా ఒక్క మాట చెప్పాడు. గుండె మార్పిడీ చేసిన విషయం మీకు పెళ్ళికి ముందే చెప్పాము. మీరు అన్నీ తెలిసి యిష్టపడి చేసుకున్నారు. నాపాప గాజు బొమ్మలాంటిది. మీ చేతిలో మా పాపని పెట్టాం. మీరు జాగ్రత్తగా చూసుకోవాలి. మేం తనకేంలోటూ రానివ్వం. మీరు నా పాపని కష్టపెడితే మాత్రం ముఖ్యంగా నేను సహించలేను". అని చెప్పడంతో అత్త, మామల్తో సహా అంతా మీ పాప మాకూ పాపే! ఏలోటూ రానివ్వం. అని మాటిచ్చి మరీ తీసుకెళ్ళారు.

అప్పుడప్పుడు పుట్టింటి కొచ్చి వెళ్ళే మన్విత డా॥మహేష్‌ని కూడా కలవడం, ఆయన పాపా! నీకొత్త కాపరం ఎలాగుందమ్మా!" అని అడిగి విశేషాలు తెలుసుకోడం, ఆరోగ్యం గురించి జాగ్రత్తలు చెప్పడం పరిపాటయి పోయింది.

ఈ సారి వచ్చిన మన్వితలో డా॥మహేష్‌కి ఏదో తేడా కనిపించింది. సూటిగా పాపనే అడగడం యిష్టంలేక పాప తండ్రిని పిలిపించి విషయమేమిటని గట్టిగా అడగ్గా నసుగుతూ చెప్పిన విషయంవిని షాకయ్యాడు.

మొదటి పండక్కి మ్యూజిక్ సిస్టమ్ కావాలని అల్లుడు పట్టుపడితే అప్పుచేసి కొనిచ్చాను. మళ్ళీసారి స్కూటర్ అని పేచీపెడితే పి.ఎఫ్.లోన్ తీసుకుని కొనిచ్చాను. ఇప్పుడు కారుకావాలని గొడవ చేస్తున్నాడట. మన్విత భర్తతో నా పరిస్థితి చెప్పి 'మానాన్నకొనలేరంటే నీ పెంపుడు తండ్రి డాక్టర్ నడిగి పట్రా అన్నారట" అంటూ కంట తడిపెట్టిన పాప తండ్రిని చూసి హృదయం ద్రవించిపోయింది మహేష్‌కి.

నో-పాప ఏమాత్రం బాధపడకూడదు అనుకున్నాడు. రాత్రల్లా ఆలోచించిన మహేష్ ఒక నిర్ణయానికొచ్చాడు. నాకో మూడు, నాలుగు లక్షలు లేకకాదు పాప మాత్రం అలా బాధపడకోడదు అనుకుని ఒక కారు కొనిచ్చి అత్తవారింటికి పంపిస్తున్న డాక్టర్‌ని పాప కన్నీళ్ళతో చూసి తలదించుకుందే తప్ప ఏమీ మాట్లాడలేకపోయింది.

పాప వెళ్ళాక అనుకున్నాడు డాక్టర్ మహేష్ 'ఇంక కోరడానికి యింతకంటే పెద్ద కోరిక లేమీలేవు గనుక యింక పాపకేం బాధలుండవాయింట్లో అనుకుని తృప్తిగా ఊపిరి

## హైకూలు
### (జలపర్వం)

సంద్రమైన ఇంద్రధనుసు
ఆవిరి విరి బాణంతో
మేఘాన్నే గుచ్చింది....

ఎద చల్లని వాపిరితో
గాలి ఈల వేసిందా
చినుకుపాట చిలివిలి...


మోదమో ఖేదమో
మబ్బు తల్లి కంటితో
అవని పొడిని తడి(పిం)మింది...


పూరి గుడిసె చూరుమీది
తటుకు చుక్క తందరలో
మిశ్రచాపు తాళం...

తపన చాళ్లు దున్నుతూ
ఒంటి మీద
చినుకు అరక...

చిత్ర గతుల విన్యాసం
చౌకళించు వానజాణ
మలక వొళ్లు విరుస్తూ....

సాంధ్యశ్రీ






**గుళ్లో "శఠగోపం" దేనికి?**

*"పూజారి" బ్రతకడానికి!*

* * *

**"రాజమహేంద్రవరం" గొప్పతనం ఏమిటి?**

*"వర్షాకాలం"లో "గోదావరి", రోడ్ల మీదనే దర్శనమివ్వడం!*

* * *

**"దేవుళ్లు" నిజంగా "నైవేద్యాన్ని" ఆరగించితే...?**

*"నైవేద్యం" స్థానంలో "ఆకుపూజలు" చోటు చేసుకుంటాయి!*

* * *

**"స్కూలు పుస్తకాలు" ప్రతి ఏటా మారతాయి దేనికి?**

*"పబ్లిషర్స్" పొట్ట నింపడానికి!*

* * *

**"నరకం"లోని "సంగతులు" ఎవరు చెబుతారు?**

*"చచ్చి బ్రతికినవాడు"!*

* * *

**"రాజ్యసభ" అనగా....?**

*కావలసిన వారిపట్ల "దొడ్డి దారి"!*

* * *

**రాష్ట్రాలకు "ముఖ్యమంత్రులు" దేనికి?**

*"కుంభకోణాల్లో" యిరుక్కున్న వారిని రక్షించేటందుకు!*

* * *

**"సంపాదనపరులు" "దృష్టి" నాటికీ, నేటికి ఎలా వుంది?**

*నాడు లక్షలపై - నేడు కోట్లపై*

* * *

**ఈ దేశంలో "శిక్ష"లేని దెవరికి?**

*రాజకీయ నాయకుడికి!*

* * *

**"కరెంటు" విషయంలో నాటికీ, నేటికీ "తేడా" ఏమిటి?**

*నాడు "పోయేది" తెలియదు - నేడు "వుండేది" తెలియదు!*

---

పిల్చుకున్నాడు.

డోర్ బెల్ మోగుతున్న శబ్దానికి వెళ్ళి తలుపు తీసిన మహేష్‌కి ఎదురుగా పాప తండ్రి చేతిలో మడిచిన ఓ కాగితంతో అచేతనంగా నిలబడి వుండడం చూసి చేతిలోని కాగితం తీసుకుని తెరిచి చూసి కుప్పలా కూలబడిపోయాడు. అది టెలిగ్రాం. అందులో మన్విత గ్యాస్ యాక్సిడెంట్ వల్ల చనిపోయినట్లు రాసుంది.

కొంతసేపటికి తేరుకుని పాప తండ్రి చెయ్యి పట్టుకుని కారులో కూర్చోబెట్టి ఇంటికి తీసుకెళ్ళాడు. గోల గోల పెడుతున్న పాప తల్లిని వూరుకోబెట్టడం ఆయన వశము కావడం లేదు. ముందు కర్తవ్యాన్ని బోధించి యిద్దర్నీ కార్లో కూర్చోబెట్టుకుని పాప అత్తవారి వూరికి తీసుకెళ్ళాడు.

వీధి వసారాలో మాంసం ముద్దయిన పాప శరీరం పక్కన కూర్చున్న భర్త, అత్తమామలు వీళ్ళని చూడగానే ఒక్కసారి ఘొల్లుమన్నారు. అసహ్యంగా వారిని చూసిన డా. మహేష్ "ఎలా జరిగిందీ ప్రమాదం?" అని ప్రశ్నించగా అమ్మా, నాన్నా ఉదయం వాకింగ్‌కని వెళ్ళారు. కాఫీ పెట్టడానికి వంటింట్లోకెళ్ళిన మన్విత మరో నిమిషానికి పెద్ద కేక పెట్టింది. ఏమిటా అని డాబా మీదున్న నేను దిగి వచ్చేసరికి మన్విత శరీరం అంటుకుపోయింది అని చెప్తున్న భర్తవైపు చీదరించుకున్నట్లు చూసి "మరి నువ్వేం చేశావు?" అని ప్రశ్నించిన డాక్టర్ వైపు తడబడుతూ చూసి, కంగారు పడిపోయి కేకలెట్టడం తప్ప కర్తవ్యమేమీ తోచలేదండీ అంటూ చెప్తున్న మాటలు విని ప్లీజ్ షటప్ అన్నాడు ఆవేశాన్ని, కోపాన్ని అణుచుకోలేక. ఇంక అక్కడ నిలబడలేక మహేష్ బైటికొచ్చేశాడు. మళ్ళీ ఏదో అనుమానం వచ్చి ఇంట్లోకెళ్ళి పాప బీరువా తెరిచి వెతకసాగాడు, పాపకి చిన్నప్పటి నుంచీ డైరీ రాసే అలవాటుందని గుర్తొచ్చిన మహేష్ అనుకున్నట్లుగానే ఆమె డైరీ దొరికింది. దానిలో ఆఖరిపేజీలు కొన్ని చదివి జేబులో పెట్టుకొని, వంటింట్లోకెళ్ళి గ్యాస్ స్టౌ పరీక్షించాడు. ట్యూబంతా చేసిన కన్నాలు, కనీకనబడకుండా వున్నాయి. ఆ ట్యూబూ, డైరీ తీసుకుని తిన్నగా యింటికొచ్చి మళ్ళీ పాప డైరీ తీసి చదవసాగాడు.

"నీ బాబునే అడుగుతావో, నీ డాక్టర్ అంకుల్‌నే అడుగుతావో నీ యిష్టం. మేం మాత్రం ఈ అద్దె కొంపల్లో వుండలేం. ఓ పాతికో, యిరవయ్యో లక్షలు పెట్టి ఓ ఫ్లాట్ కొనివ్వమని చెప్పు. ఏ ఆశా లేకపోతే గుండె జబ్బు దాన్ని తీసుకొచ్చి నా కొడుక్కి కట్టుకున్నామా?" అంటూ అత్తామామ వేధిస్తుంటే వంతపాడే భర్త హింసిస్తుంటే భరించలేకుండా వున్నాను. కెమెరా అన్నారు, మ్యూజిక్ సిస్టమ్ అన్నారు, తరువాత స్కూటర్ అన్నారు, వీటన్నింటికీ నాన్న అప్పుల పాలయ్యారు. తరువాత కారు కావాలన్నారు. నాన్న తాహతుకి మించిందని తెలుసు. కానీ డాక్టర్ అంకుల్ కొనిచ్చారు. అది కొనివ్వడమే



## దేవుడి దయ

ఇషా గోపికర్ తొలుత నటించిన 'ఏక్ థా దిల్ ఏక్ థీ ధడ్కన్ ఫ్లాప్ అయింది. దీనితో ఆమె ఇంట్లో ఖాళీగా కూర్చోవాల్సి వచ్చింది. కానీ ఇషా మాత్రం భగవంతుడిపై నాకు నమ్మకం ఉంది. ఆయనను నమ్మినందుకు నన్ను కరుణించాడు అంటోంది. అందుకే 'కంపెనీ' చిత్రంలో అవకాశం వచ్చింది' అని మురిసిపోతోంది. నిజమే ఇషా సెక్సీ డాన్స్‌ల కోసమే దేవుడ్ని ప్రార్థించింది. లేకపోతే హీరోయిన్ ఛాన్స్‌లు ఎందుకు రావు అంటున్నారు బాలీవుడ్ ప్రముఖులు.

తప్పయిందేమో! కారు కొనిచ్చిన మీ అంకుల్ మేడ కొనిపెట్టడా? అంటూ వీళ్ళు నిత్యం నన్ను హింసించసాగారు. మూగగా భరిస్తున్న కొద్దీ వీళ్ళు మూకుమ్మడిగా బాధించడమే కాకుండా కొట్టడం కూడా మొదలెట్టారు. ఎన్నాళ్ళు ఇలా బాధలు పడాలో అర్థం కావడం లేదు. కానీ ఈసారి ఒక్కటి మాత్రం గట్టిగా నిశ్చయించుకున్నాను. ఇంక ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్నకి గానీ, డాక్టర్ అంకుల్‌కి గానీ ఈ విషయం చెప్పదల్చుకోలేదు. వాళ్ళనేం అడగదల్చుకోలేదు. తాడో-పేడో తెగనీ."

డైరీ చదువుతున్న మహేష్ కళ్ళు చింత నిప్పులే అయ్యాయి. దీని పర్యవసానమే యిదన్నమాట అనుకున్నాడు. అంత కోపం, ఆవేశం క్షణంలో కరిగిపోయింది. దుఃఖం పొంగుకొచ్చింది. లేచి హాల్లోకొచ్చాడు. గోడలనున్న సర్టిఫికెట్లు, గాజు అలమారాల్లో తన్ని హర్షిస్తూ యిచ్చిన మెడల్సు, మెమొంటోలు అన్నీ డాక్టర్ మహేష్‌ని చూసి వెక్కిరిస్తున్నట్లనిపించింది. పాపకి ఆపరేషన్ చేసిన నాటి నుంచి ఈనాటి వరకూ జరిగిన సంఘటనలు సినిమా రీళ్ళలా కళ్ళెదుట తిరగసాగాయి. రోజుల పసిగుడ్డుకి గుండె మార్చడానికి తను పడ్డ కష్టం గుర్తొచ్చింది. ఆ తరువాత ఏ యిన్‌ఫెక్షన్ రాకుండా రాత్రింపగళ్ళూ ఎంతలా కాపాడుకోవలసి వచ్చిందో! తరువాత ప్రతి గంటా, ప్రతి రోజూ, ప్రతి వారం, ఆపైన నెలనెలా అలా పాప ఆరోగ్యం కోసం ఎంత పాటు పడవలసి వచ్చిందో! డబ్బు ఖర్చు పెట్టలేని తల్లిదండ్రులకి తెలియకుండానే స్వయంగా మందులు కొని వైద్యం చేశాను. పాప నవ్వుతూ నలుగుర్లో తిరుగుతుంటే తను పాప కోసం ఖర్చు పెట్టినట్లుగానీ, శ్రమపడినట్లుగానీ అనిపించలేదు. ఇరవై రెండేళ్ళకి పైన కంటికి రెప్పలా కాపాడుకున్న తన శ్రమంతా గంగ పాలయిందా? అసలు ఈ పాపకి ఆపరేషన్ చేయకుండా వుండి వుంటే అప్పుడే పోయేది. అలా పోయి వుంటే తల్లిదండ్రులెప్పుడో పాపని మర్చిపోయి వుండేవారు. అసలు తప్పు నాదే. ఎందుకీ ఆపరేషన్ చేసి ఆ పాపని బ్రతికించి ఆ తల్లిదండ్రుల కడుపులో చిచ్చుపెట్టాను. అది నేను చేసిన మొదటి తప్పు. రెండోది కారు కొని పెట్టడం" అనుకుంటూ తలపైకెత్తిన మహేష్‌కి ఎదురుగా బల్లమీద పాప ఫోటో పకపకా నవ్వుతూ.

'డాక్టర్ అంకుల్ మన దేశంలో చాలా మంది కోడళ్ళ పరిస్థితి ఇంకా నాలా యిలాగే వుంది అంకుల్. చూడండి! నన్ను మీరు యిరవై రెండేళ్ళకి పైగా ప్రాణప్రదంగా కాపాడుతూ వచ్చారు. మీ శ్రమనంతా ఒక్క అగ్గిపుల్ల క్షణాల్లో భస్మం చేసి పడేసింది కదూ! సారీ అంకుల్! మీ అందర్నీ చాలా ఏళ్ళు శ్రమ పెట్టి, బాధ పెట్టాను' అని అంటున్నట్లనిపించింది.

"చూడు తల్లీ! దేశంలో వున్న యిలాంటి హంతకులందర్నీ శిక్షించలేను. కనీసం ఆధారాలు దొరికిన వారికయినా శిక్ష పడేలా చేసి నా గుండెల్లో రగులుతున్న మంటని చల్లార్చుకుంటాను. వీళ్ళని వదలను పాపా" అంటూ కన్నాలు పొడిచి వున్న గ్యాస్ ట్యూబ్‌ని, పాప డైరీని పుచ్చుకుని పోలీస్ స్టేషన్ వైపుకి కారుని పోనిచ్చాడు డాక్టర్ మహేష్. ❋





ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

నవంబర్

2002 సంచిక

విడుదలయింది

చదవండి! చదివించండి!!